PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 ఆదివారం 21 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79
PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సెబీ క్లీన్‌చిట్‌తో రూ. 69 వేల కోట్లు పెరిగిన అదానీ గ్రూప్ మార్కెట్ విలువ

అమెరికా షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ అదానీ గ్రూప్‌పై చేసిన ఆరోపణలు నిరాధారమని తాజాగా భారతీయ స్టాక్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ప్రకటనతో శుక్రవారం ఒక్కరోజే అదానీ గ్రూప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 69,000 కోట్లకు పైగా పెరిగింది. అదానీ గ్రూప్‌పై ఆరోపణలను సెబీ క్లియర్ చేయడంతో ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ పుంజుకుంది. అత్యధికంగా లాభాలను చూసిన కంపెనీల్లో అదానీ పవర్ షేర్ 12.40 శాతం పెరగ్గా, అదానీ టోటల్ గ్యాస్ 7.35 శాతం, అదానీ గ్రీన్ ఎనర్జీ 5.33 శాతం,

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

# స్థానిక ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం!

## సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రుల సూచన

- 42 శాతం రిజర్వేషన్ల కోసం వెంటనే జీవో జారీకి కసరత్తు
- 3, 4 రోజుల్లో మరోసారి చర్చించి తుది నిర్ణయం
- సెప్టెంబరు నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గతంలో ఆదేశాలిచ్చిన సంగతి తెలిసిందే.
- బీసీ రిజర్వేషన్ల బిల్లులను గవర్నర్‌కు పంపినా ఇంతవరకు ఆమోదం పొందలేదు
- గతంలో పంపిన బిల్లులపై కేంద్రం నుంచి కూడా స్పందన లేదు
- బిల్లుల ఆమోదానికి భాజపా రాజకీయ కారణాలతో సహకరించదని, ఎన్నికలను వాయిదా వేయడం వల్ల ఉపయోగం ఉండదని కొందరు మంత్రులు చెప్పినట్లు సమాచారం.



హైదరాబాద్

స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమమని సీఎం రేవంత్‌రెడ్డికి మంత్రులు సూచించినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై అందుబాటులో ఉన్న మంత్రులతో శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సీఎం అంతర్గతంగా చర్చించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలకు వెళ్లడమే - మిగతా2లో







## కొత్త బాస్ ఎవరు?

- రేసులో శివధర్ రెడ్డి, సీవీ ఆనంద్
- తదుపరి డీజీపీ ఎవరన్న అంశంపై చర్చ
- శిఖాగోయల్ కూడా పోటీలో.. శివధర్ రెడ్డి వైపే ప్రభుత్వం మొగ్గు!
- ఆనంద్‌కు విజిలెన్స్ డీజీ ఇచ్చే అవకాశం
- నెలాఖరున డీజీ జితేందర్ రిటైర్‌మెంట్
- ఇంటెలిజెన్స్ డీజీగా సజ్జనార్?
- దసరాకు ముందే భారీగా బదిలీలు

హైదరాబాద్

తెలంగాణ తదుపరి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) ఎవరన్నదానిపై పోలీస్ శాఖలో చర్చ జోరందుకుంది. ప్రస్తుత డీజీపీ డా.జితేందర్ ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్నారు. ఆయన తర్వాత డీజీపీ (హెచ్ఓపీఎఫ్%-%హెడ్ ఆఫ్ పోలీస్ ఫోర్స్) పోస్టుకు ప్రధాన పోటీ సీనియర్ ఐపీఎస్‌లు సీవీ ఆనంద్, బి శివధర్‌రెడ్డి మధ్యే నెలకొంది. ఇద్దరిదీ ఒకే సామాజిక వర్గం. ఇద్దరూ తెలంగాణ రాష్ట్రానికి - మిగతా2లో



## ఆత్మనిర్భరతే ఏకైక పరిష్కారం

- మన అతిపెద్ద శత్రువు..
- ఇతర దేశాలపై ఆధారపడటమే
- చిప్స్ నుంచి షిప్స్ వరకు స్వదేశీ
- ఉత్పత్తులకు పెద్దపీట వేయాల్సిందే
- గుజరాత్ పర్యటనలో మోదీ

3



## ఓట్ చోరీపై త్వరలో హైడ్రోజన్ బాంబ్

- రాహుల్ నోట మళ్లీ అదేమాట
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓట్ చోరీ చేసి గెలిచారనడంలో ఎవరికీ సందేహం లేదు
- ఇందుకు సంబంధించిన సాక్ష్యాలతో కూడిన హైడ్రోజన్ బాంబును త్వరలోనే బహిర్గతం చేస్తాం
- తాను ఆధారాలు లేకుండా ఏదీ మాట్లాడు



## మహిళలను వ్యాపారవేత్తలు చేయడమే లక్ష్యం

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క 2

## మళ్లీ రూ. 5 వేల కోట్లు

- ఈ నెలలో అప్పు కోసం మరోసారి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం
- ఈ నెలలో ఇప్పటికే రెండు విడతల్లో రూ. 7 వేల కోట్ల సమీకరణ
- 23న మరో రూ. 5 వేల కోట్లను సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా పొందేందుకు సన్నద్ధం
- 2025%-%26 రుణ లక్ష్యం రూ. 64,539 కోట్లలో ఇప్పటికే రూ. 41,400 కోట్ల సేకరణ



హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం అప్పు కోసం మరోసారి సిద్ధమైంది. ఆర్‌బీఐ చేపట్టే సెక్యూరిటీ బాండ్ల వేలం ద్వారా ఈ నెలలో ఇప్పటికే రూ. 7 వేల కోట్లు సమకూర్చుకున్న ప్రభుత్వం.. ఈ నెల 23న ఇంకో రూ. 5 వేల కోట్ల రుణం కోసం ఆర్‌బీఐకి ఇండెంట్ పెట్టింది. ఈ మొత్తం కలిపితే ఈ ఒక్క నెలలోనే రూ. 12 వేల కోట్లను ఆర్‌బీఐ ద్వారా బహిరంగ మార్కెట్ రుణాల రూపంలో రాష్ట్ర ఖజానాకు సమకూరనున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 64,539 కోట్లను బహిరంగ మార్కెట్ రుణాల రూపంలో సమకూర్చుకుంటామని ప్రభుత్వం బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొంది. అందులో తొలి ఐదు నెలల్లో సేకరించిన రూ. 29,400 కోట్లు, ఈ నెలలో సేకరించే మొత్తం రూ. 12 వేల కోట్లు కలిపితే తొలి ఆరు నెలల కాలానికి రాష్ట్ర అప్పు రూ. 41,400 కోట్లు చేరుకుంది. అంటే ఏడాది కాలంలో తీసుకోవాల్సిన అప్పులో - మిగతా2లో

# హెచ్-1బీ పిడుగు



- వార్షిక వీసా ఫీజు లక్ష డాలర్లకు పెంపు
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన నిర్ణయం
- భారత ఐటీ ఉద్యోగులపై పెను ప్రభావం
- టెక్ కంపెనీల్లో కలవరం
- తక్షణం యూఎస్‌కు వచ్చేయాలంటూ ఉద్యోగులకు ఈ మెయిళ్లు
- దీంతో విమానాశ్రయాల్లో రద్దీ
- భారీగా పెరిగిన విమాన టికెట్ రేట్లు
- ఈ నిర్ణయం కొత్త వీసాదారులకు మాత్రమే
- వివరణ ఇచ్చిన వైట్‌హౌస్
- ఈ గందరగోళాన్ని అమెరికా పరిష్కరిస్తుందని భావిస్తున్నాం: భారత్

న్యూయార్క్/వాషింగ్టన్

అత్యుత్తమ నైపుణ్యాలున్న వ్యక్తులను అమెరికాకు రప్పించేందుకు హెచ్-1బీ వీసా పథకం తెచ్చాం. ఇది దుర్వినియోగం అవుతోంది. తక్కువ వేతనాలు, తక్కువ నైపుణ్యం ఉన్న వారు అమెరికాకు వస్తున్నారు. వీసా మోసాలకు, మనీలాండరింగ్ లాంటి కార్యకలాపాలకూ ఈ పథకం వేదికవుతోంది. ఉత్తర్వులో ఏముందంటే... అమెరికాలోకి ప్రవేశించే హెచ్1-బీ వీసాదార్ల పిటిషన్లను నియంత్రిస్తున్నాం. నిబంధనలకు లోబడి లక్ష డాలర్లు చెల్లించిన వారి పిటిషన్లను అనుమతిస్తాం. ఈ నిబంధనలు అమెరికా కాలమానం ప్రకారం శనివారం అర్ధరాత్రి దాటాక 12.01 గంటల నుంచి ఏడాది పాటు అమల్లో ఉంటాయి. ప్రస్తుతం అమెరికా బయట - మిగతా3లో

## 60 రోజుల్లో దేశం విడిచి వెళ్లండి

- సిరియా వలసదారులకు అమెరికా ఆదేశం
- సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు
- 2012 నుంచి దాదాపు 6 వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు అంచనా.
- లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరిక

3



## రణమా... శరణమా?

### సాయుధ పోరాటంపై మావోయిస్టు పార్టీలో భిన్నాభిప్రాయాలు

- మావోయిస్టులకు డెడ్‌లైన్ విధించిన హోంమంత్రి అమిత్ షా
- 2026 మార్చి 31 తర్వాత సాయుధ పోరాటం ఉండేనా ?
- సీపీఐ (మావోయిస్టు) ఏర్పాటై నేటితో 21 వసంతాలు పూర్తి

భద్రాద్రి కొత్తగూడెం

సీపీఐ (మావోయిస్టు) పార్టీ ఏర్పడి ఆదివారం నాటికి 21 ఏళ్లు పూర్తవుతోంది. ఈ తరుణంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పినట్టుగా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టుల నిర్మూలన జరుగుతుందా లేక విప్లవ పోరాటం ఇంకా కొనసాగుతుందా? అసలు రాబోయే ఆరు నెలల్లో ఏం జరుగుతోందనే ఉత్కంఠ నెలకొంది. ఉమ్మడి ఏపీ ప్రభుత్వంతో చర్చలు విఫలమైన వెంటనే దేశంలో సాయుధ విప్లవ పోరాటం సాగిస్తున్న పార్టీలన్నీ (ముఖ్యంగా పీపుల్స్‌వార్, మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్)లు ఏకమై 2004 సెప్టెంబర్ 21న భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా ఏర్పడ్డాయి. తెలంగాణకు - మిగతా2లో

# సంగారెడ్డి, నర్సాపూర్ ప్రాంతంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలు అరెస్ట్

దొంగల విచారణ అనంతరం జైలుకి తరలిచిన నర్సాపూర్ పోలీసులు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్20:**నర్సాపూర్ పట్టణం పరిసర ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా చోటుచేసుకుంటున్న దొంగతనాల కేసులను ఛేదించడంలో నర్సాపూర్ పోలీసులు విజయం సాధించారు. సెప్టెంబర్ 20వ తేదీ ఉదయం 6:00 గంటల సమయంలో నర్సాపూర్ చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఒక స్కూటీ పై ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా వెనక్కి తిరిగి పారిపోవడానికి యత్నించారు. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని విచారణ జరిపారు.దవిచారణలో నిందితులు తమ పేర్లను ముడావత్ అంజ్య (28) సంవత్సరాలు, ఎర్రకుంట తండా, నర్సాపూర్ మండలం, చిల్లకూరి కృష్ణ రెడ్డి (42)సంవత్సరాలు, నెల్లూరు జిల్లా, ప్రస్తుత నివాసం హైదరాబాద్, నెమలి శ్రీనివాస్ (40)సంవత్సరాలు, టేక్మల్ మండలంగా వెల్లడించారు. ముగ్గురూ ఇంతకు ముందు కూడా పలు దొంగతనం కేసులలో జైలు శిక్ష అనుభవించి, అక్కడే పరిచయం ఏర్పరచుకొని విడుదల తరువాత కలిసి దొంగతనాలు చేసేందుకు గుంపు ఏర్పాటు చేసుకున్నట్లు ఒప్పుకున్నారు.




నిందితులు ఇటీవల నర్సాపూర్, సంగారెడ్డి ప్రాంతాలలో పలు షాపులలో చోరీలు జరిపినట్లు అంగీకరించారు. వీరు మార్కెట్ రోడ్డులో గల బంగారు, వెండి ఆభరణాల దుకాణం, ప్రింటర్ షాప్ మరియు కిరాణా షాప్‌లలోకి చొరబడి 20 తులాల వెండి బిళ్ళలు, రూ.2,000 నగదు, ఇతర వస్తువులను దొంగలించినట్లు తెలిపారు. అదేవిధంగా సంగారెడ్డిలోని దుస్తుల దుకాణం, రెస్టారెంట్ వంటి చోట్ల కూడా చోరీలు జరిపినట్లు వెల్లడించారు. నిందితుల వద్ద నుండి ఒక స్కూటీ, రాడ్లు, స్క్రూ డ్రైవర్, శానం వంటి పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. అలాగే నిందితులు ఉపయోగించిన మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు. గత వారం రోజుల క్రితం నారాయణపూర్ గ్రామములో వరుసగా ఆరు ఇండ్లల్లో చోరి చేసినటువంటి వ్యక్తి యగు దుబ్బగళ్ల ఏ నీరుడి కృష్ణ తండ్రి




రాములు, వయస్సు: 40 సంవత్సరాలు, కులం: (మాల), వృత్తి: లేబర్, నివాసం: నాయిని జలాల్పూర్ గ్రామం, కూల్చారం మండలం, మెదక్ జిల్లా, ని కూడా అరెస్ట్ చేసి అతడిని నుండి పూర్తిగా రికవరీ చేసి జైలుకి తరలించినైనది. ఈ ఆపరేషన్‌లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సాపూర్, సబ్ ఇన్స్పెక్టర్, క్రైమ్ సిబ్బంది, మరియు ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేశారు. నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి, న్యాయస్థానానికి హాజరు పరుస్తున్నట్లు నర్సాపూర్ పోలీసులు పేర్కొన్నారు. అలాగే ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులను గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని. ప్రజల సహకారంతోనే నేరాలను అరికట్టగలమని నర్సాపూర్ పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా. బొల్లెపల్లి కుమార్



**భువనగిరి, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా. బొల్లెపల్లి కుమార్ రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను శనివారం జిల్లా కలెక్టర్ కి సమర్పించి అధికారికంగా బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా డా. కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా, అనాజిపురం గ్రామ సర్పంచిగా, 16 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని, చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు. ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని కోరినారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దూదేకుల సంఘం ధన్యవాదములు

-దూదేకుల రాష్ట్ర అధ్యక్షులు షేక్ బడే సాహెబ్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన రేవంతన్న కా సహారా పథకాలు ప్రవేశపెట్టడం శుభసూచకమని దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సాహెబ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ పథకాలు ప్రవేశపెట్టడంలో మా దూదేకుల సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర గ్రంధాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ కృషి చాలా ఉందని వారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మీరా (గోపాలపురం)రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ అన్వర్ పాషా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మీరా సాహెబ్( కైకొండాయిగూడెం) జిల్లా ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మహ్మద్ సుభాని బాబు జిల్లా యూత్ అధ్యక్షులు షేక్ నాగ సైదులు ఖమ్మం నగర అధ్యక్షులు షేక్ అన్వర్ పాషా రియల్ ఎస్టేట్ ఖమ్మం నగర నాయకులు షేక్ సిద్ధిక్, షేక్ రంజాన్ షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కాలుష్యం వెంటనే అరికట్టాలి

చెరువులు, కుంటలు, పంట పొలాలు కాపాడాలి

కాలుష్యం కారణమైన కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్20:**గుమ్మడి దల మున్సిపల్ పరిధిలో ఉన్న దోమడుగు గ్రామ శివారులో ఉన్న నల్లకుంట, రాజనాల చెరువులు, పంట పొలాలు కాలుష్యంకు కారణమైన కంపెనీలపై చర్యలు తీసుకోవాలని సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు డిమాండ్ చేశారు. ఆయన పత్రిక విలేకరులతో మాట్లాడుతూ దోమడుగు గ్రామలో నల్లకుంట, రాజనాల చెరువులు, రైతుల పంట పొలాలు కాలుష్యనికి కారణం కావటానికి హేటరో కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను డిమాండ్ చేశారు.బొంతపల్లి, ఖాజీపల్లి, పాశ మైలారం, ఇస్నాపూర్, బోర్పట్ల తో పాటు అనేక చోట్ల వర్షం పడిందంటే చాలు మోటార్లతో కాలుష్యం వ్యర్థ పదార్థాలను బయటకొదులుతున్నారని అన్నారు.నీళ్లు, రంగు మారి దుర్వసన వస్తుంటే అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నిచ్చారు.చర్యలు తీసుకోవాల్సిన పీసీబీ అధికారులు కాలుష్య కారక కంపెనీకే మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు.చెరువులు, కుంటలు, వాగులు కాలుష్యం అయినా పట్టించుకోవటం లేదన్నారు. జిల్లాకు గుండె కాయ లాంటి



మంజీర కూడా కలుషితం అవుతున్నది. తక్షణమే జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని గ్రామానికి, రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీనివాస్ నీ సన్మానించిన

మండల మీడియా కన్వీనర్ శ్రీరాముల రవి

సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య) యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర వావిళ్లపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు యేగ్గడి శ్రీనివాసులు విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా “ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు” రావడం గొప్పవిషయం అని మండల మీడియా కన్వీనర్, గ్రామ ఇందిరమ్మ కమిటి సభ్యుడు శ్రీరాముల రవి పేర్కొన్నారు. గ్రామంలోని విద్యార్థులకు క్రమశిక్షణ, కృషి, నిబద్ధతతో మార్గదర్శకత్వం అందిస్తూ ఎన్నో విజయాలకు దారి తీస్తున్న శ్రీనివాసులు ఈ అవార్డును అందుకోవడం సమాజానికి, వావిళ్లపల్లి గ్రామానికి గర్వకారణమని రవి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో ఆయనను ఘనంగా సన్మానించారు.‘ ‘సమాజానికి గర్వకారణమైన శ్రీనివాసులు తన యూట్యూబ్ ఛానల్ ద్వారా మోటివేషన్ స్కిల్స్ అందిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు అని,ఆయన మార్గదర్శకత్వంలో విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలి” పేర్కొంటూ ఆయన ఉన్నత స్థాయికి ఎదగాలని





మరిన్ని అవార్డులు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు బి. అశోక్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఎస్. విజయ కుమారి కె. శ్రీదేవి, ఆర్. గోవర్ధన్ రెడ్డి, ఎస్. పద్మ కె. రవికల, కె. లక్ష్మీపతి, గ్రామ యువత గుడిపల్లి మధు, వల్లపోజు వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

**సంస్థాన్ నారాయణపూర, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య ):**యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపూర మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు రాసాల జయంత్ సాగర్ పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మ దుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, జక్కల యాదయ్య, బిజెపి నాయకులు రసాల యాదయ్య, గొల్లూరు యాదయ్య, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, బొడ్డుపల్లి లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## కొట్టాల గ్రామం లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



**మర్రిగూడ ప్రభాత సూర్య 20** మర్రిగూడజి మండలం కొట్టాల గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శివన్నగూడ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ విజయసింహ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ రిషికేష్, సిబ్బంది గణేష్, నరేష్, బ్యాంకు మిత్ర కలెట్ల లింగయ్య పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై శుభ్రత కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తూప్రాన్ సబ్ డివిజన్ పరిధిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ సిబ్బందిని సన్మానించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్20:**ఈ నెలలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో విశేష ప్రతిభ కనబరిచిన కోర్టు కానిస్టేబుళ్లను తూప్రాన్ డిఎస్పి ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.తూప్రాన్ సర్కిల్ పరిధి తూప్రాన్ పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ నాగరాజు,రామాయంపేట సర్కిల్ పరిధి నర్సింగి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ సాయి బాబా,నర్సాపూర్ సర్కిల్ పరిధి నర్సాపూర్‌లి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ హరిబు లోక్ అదాలత్‌లో కేసులు వేగవంతంగా పరిష్కరించడానికి, సంబంధిత పత్రాలు సమయానుసారం సమర్పించడంలో, న్యాయ ప్రక్రియను సాఫీగా కొనసాగించడంలో ఈ కానిస్టేబుళ్లు చూపిన కృషిని డీఎస్పీ ప్రశంసించారు.డీఎస్పీ తూప్రాన్ మాట్లాడుతూ మన పోలీస్ సిబ్బందిలోని కృషి, శ్రమ, నిబద్ధత వలన ప్రజలకు సమయానుసారం సేవలు అందుతున్నాయి. ఇలాంటి ఉత్తమ ప్రతిభ కలిగిన సిబ్బంది స్ఫూర్తిగా నిలుస్తారన్నారు . భవిష్యత్తులో కూడా ఇలాగే కృషి చేసి మరిన్ని విజయాలు సాధించాలని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొని అభినందనలు తెలిపారు.

## పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధం

– తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా




**భువనగిరి, సెప్టెంబర్ 20(ప్రభాత సూర్య):** పేదరిక నిర్మూలనకు భూ పంపిణీయే దివ్యౌషధమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా తెలిపారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ్మా పాల్గొని మాట్లాడుతూ దళితులు, గిరిజనులు, ఆదివాసీలు, బలహీన వర్గాలు , మహిళల శ్రమ కారణంగానే సంపద వృద్ధి అవుతోందని కానీ వారికి దక్కాల్సిన వాటా దక్కడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. కార్పొరేట్లుకు , అత్యంత ధనికులకు మాత్రమే లబ్ధి చేకూరుతోందని అన్నారు. దేశంలో వివిధ పథకాల పేరుతో పేదలను ధనికులకు దత్తత ఇవ్వడం వెనుక పేదల వనరులను దోచుకునే కుట్రకోణం ఉందని వివరించారు. ఇటువంటి విధానం వల్ల ఎటువంటి ఉపయోగమూ లేదన్నారు. కార్పొరేట్లు , ధనికులపై పన్నులు వేయడం ద్వారా సమకూరే నిధులను సమర్థవంతంగా పేదల అభ్యున్నతికి మళ్లిస్తే పేదరికం మాయమవుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరం చుట్టూ రింగు రోడ్ల ఏర్పాట్ల పేరుతో పాలకులు పేదల, రైతాంగం భూములను గుంజుకుంటున్నారని విమర్శించారు. దేశంలో వ్యవసాయాభివృద్ధి తిరోగమనంలో ఉందని అన్నారు. భూమిలేని పేదలు, వ్యవసాయ కూలీలు తమ ప్రాంతంలో పనులు లేక ఇతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున వలసలు వెళ్తున్నారన్నారని వలసల వల్ల పేదల జీవన ప్రమాణాలకు ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. రాష్ట్రంలో వేలాది ఎకరా ప్రభుత్వ మిగులు భూములు ఉన్నాయన్నాని ఈ భూములను వ్యవసాయ కార్మికులకు, పేదలకు పంపిణీ చేస్తే గ్రామీణ నిరుద్యోగాన్ని రూపుమాపవచ్చని ప్రభుత్వానికి సూచించారు. పేదల కొనుగోలు శక్తి పెరగడానికి భూ పంపిణీ చేయడమే సరైన మార్గమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పేదలు సేద్యం చేసుకుంటున్నా ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వాలని, మిగులు భూములు పేదలకు పంచాలని వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని నర్సింహ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య , జూకంటి పౌల్ , జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండపురం యాదగిరి, మానే సాలయ్య, అందెల జ్యోతి, బొల్లెపల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బచ్పన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని బచ్పన్ పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ ఎడ్ల హిమబిందు రెడ్డి విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సామ యాదిరెడ్డి, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్.సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య:** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ఆదివారం నుండి దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజున శుక్రవారం పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో శనివారం ముందస్తుగా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు జరుపుకునే పూల పండుగ బతుకమ్మను చిన్నారి విద్యార్థినీలు నిర్వహించారు.దసరా ఉత్సవాలను జరుపుకున్నారు. దానిలో భాగంగా రావణ దహనం నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రీరాముడు, లక్ష్మణుడు, సీత, ఆంజనేయుని, రావణాసురుని వేషధారణలో విచ్చేసి, రావణ దహనం నృత్య రూపకాన్ని ప్రదర్శించారు. దుర్గాష్టమి రోజున నిర్వహించే వేడుకల్లో భాగంగా నవదుర్గల వేషధారణలో విచ్చేసిన విద్యార్థులు అందరిని అలరించారు. రంగురంగుల పూలతో



బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలతో ఆడి పాడారు, చిన్నారి విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయమైన దుస్తులతో విచ్చేసి ఉత్సాహంతో పాల్గొన్నారు. ప్రకృతి పూలను పూజించే పండుగ బతుకమ్మను తెలంగాణ ప్రజలంతా ఆనందోత్సవాలతో ఈ సంవత్సరంకూడా నిర్వహించుకోవాలని ముందస్తుగా విద్యార్థులకు తల్లిదండ్రులకు దసరా శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ



బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి, మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని టీఎస్ ఆర్ జె సి పాఠశాల, కళాశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ స్మిత విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్మిత, మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఈ నెల 26 వరకు పాడిగింపు



**నల్గొండ సెప్టెంబరు 20 ప్రభాత సూర్య** బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయంలో డిగ్రీ అభ్యసించుటకు ఈనెల 26 వరకు పొడిగించబడినది డిగ్రీ చదువుటకు ఆసక్తి గల అభ్యర్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విశ్వవిద్యాలయం జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ బి ధర్మానాయక్ తెలిపారు. చదువుతూ ఉద్యోగం చేసే వారికి సాంప్రదాయ కోర్సులతో ఎన్నో వినూత్న కోర్సులకు రూపకల్పన చేశారని వారు తెలియజేశారు ప్రొఫెసర్ గంట చక్రపాణి ఉపకులపతి బాధ్యతలు స్వీకరించిన తర్వాత దివ్యాంగులు ఆదివాసులు మరియు ట్రాన్స్ జెండర్స్ ఎలాంటి ఫీజు లేకుండా ఉన్నత విద్య అభ్యసించుటకు అవకాశం కల్పించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ బొజ్జ అనిల్ కుమార్, రాజారాం కౌన్సిలర్స్, మహేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెలుగుమట్ల పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలుగుమట్ల ( గొల్లగూడెం )లో విద్యార్థులు ఉపాధ్యాయులు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి చిహ్నామైన బతుకమ్మ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో ఆనందోత్సహల మధ్య జరుపుకున్నారు విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏజీ ప్రమీల ఉదయలక్ష్మి పుష్పలత సత్యవతి విజయ కుమారి ఉపాధ్యాయులు రవి కిరణ్ రాంప్రసాద్ బ్రహ్మాజీ పాల్గొన్నారు.

# టీజేఎస్ అధ్యక్షుడు ప్రొ. కోదండరాం ని కలిసిన ఖమ్మం జిల్లా నేతలు

**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తెలంగాణ జన సమితి పార్టీ ఆఫీసులో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అన్ని జిల్లాల జిల్లా అధ్యక్షా కార్యకర్తలు లు రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నుంచి జిల్లా నుండి షేక్ సర్దార్ హుస్సేన్ జంగిపల్లి రవి పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాబోవు కాలంలో పార్టీ నిర్మాణం తెలంగాణ ఉద్యమకారుల తరపున వారి సమస్యలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జిల్లా అధ్యక్ష కార్యదర్శుల పాత్ర జిల్లా ఇన్చార్జిల పాత్ర గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది.తెలంగాణ ఉద్యమకారుల గురించి ఈసారి అన్ని జిల్లాలలో సన్నాహక సదస్సులు నిర్వహించాలని తీర్మానించారు. స్థానిక ఎన్నికలలో పోటీ అనే



అంశంపై చర్చ గోష్టి జరిగింది.ఈ చర్చలో ప్రొఫెసర్ కోదండరాం పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసారు.

# మార్చిన రీజినల్ రింగ్ రోడ్ (ట్రిబుల్ ఆర్ ) అలైన్మెంట్ ను వెంటనే వెనక్కి తీసుకోవాలి

రియల్ ఎస్టేట్ వెంచర్ల బడా బాబుల ప్రయోజనాల కోసమే ట్రిబుల్ ఆర్ రోడ్డు అలైన్మెంట్ మార్పు

ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం బలవంతంగా రైతుల నుండి భూ సేకరణ వెంటనే ఆపాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వానికి డిమాండ్

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20:**రీజనల్ రింగ్ రోడ్ (ట్రిబుల్ ఆర్) కోసం మార్చిన అలైన్మెంట్ ను తక్షణమే వెనక్కి తీసుకోవాని, రియల్ ఎస్టేట్ వెంచర్ల బడా బాబుల ప్రయోజనాల కోసం ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్చడం దారుణమని, రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేస్తే రైతులకు అండగా సిపిఎం పోరాడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు డిమాండ్ చేశారు. ఈరోజు కొండాపూర్ మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో మరేపల్లి, రాంపూర్ తండా , గోటిల గుంట, మాచపల్లి, గంగారం శివన్న గూడెం అలియాబాద్ తొగరపల్లి గిర్మాపూర్ 9 గ్రామాల్లో రీజనల్ రింగ్ రోడ్ కోసం రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాముల భూములను కాపాడడం కోసం, రియల్ ఎస్టేట్ వెంచర్ల యజమానుల ప్రయోజనాల కోసం పేద సన్న చిన్న కారు రైతుల భూములను రీజనల్ రింగ్ రోడ్డు పేరుతో ఆక్రమించుకోవడం దౌర్జన్యమని అన్నారు కావాలనే పేద రైతుల భూములను కోల్పోయేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అలైన్మెంట్ మార్చిందని తక్షణమే పాత అన్లైన్ మెంట్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే రైతుల ప్రభుత్వం అని



పేదల ప్రభుత్వమని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద రైతుల భూములను లాక్కోవడం దౌర్జన్యమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2013 భూ సేకరణ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా మొదట ప్రతిపాదించిన అలైన్మెంట్ ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో భూ నిర్వాసితులను ఏకం చేసి రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. సిపిఎం పార్టీ కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య మాట్లాడుతూ రైతులకు వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు అభివృద్ధి పేరుతో రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేయడం దుర్మార్గమని అన్నారు రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలని లేనిపక్షంలో రైతులను ఏకం చేసి పోరాడుతామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం కొండాపూర్ మండల కమిటీ సభ్యులు బాబురావు ప్రవీణ్ నాయకులు నర్సింలు అర్జున్ ఆనందం సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి మైనార్టీ శాఖ మంత్రి లక్ష్మణ్ కి దూదేకుల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు

-షేక్ సయ్యద్ భాష

తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి)** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కి తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ భాష ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిన్న ఖమ్మంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో దశాబ్దాల నుంచి మా దూదేకుల స్థితిగతులు మీద పోరాటం చేస్తున్న ఏ ప్రభుత్వం మమ్మల్ని ఇప్పటివరకు పట్టించుకోలేదు 19/09/2025 న తెలంగాణ ప్రభుత్వము జారీచేసిన (రేవంత్ రెడ్డి కా సహారా నిస్కిన్ మరియు ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన ) పథకాలలో మా దూదేకుల మరియు ఫకీర్ కులస్తులను ప్రత్యేకంగా గుర్తించినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రత్యేక ధన్యవాదాలు ఈ పథకాలలో దూదేకుల కులస్తుల్ని చేర్పియడంలో ఎంతో కృషి చేసిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ రియాజ్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.రేవంత్ రెడ్డి సర్కారు కాంగ్రెస్ ప్రభుత్వం మా నూర్ భాషా దూదేకుల మీద దృష్టిపెట్టి మాకు మా దామాషా ప్రకారం మాకు చెందాల్సిన రిజర్వేషన్స్ ఇవ్వాలని రాజకీయపరంగా విద్య వైద్య పరంగా సాంఘిక పరంగా న్యాయం చేసినట్లయితే దూదేకుల కులస్తులు ఆ పార్టీకి రేవంత్ రెడ్డి కి మా రియాజ్ ఆధ్వర్యంలో వారి సూచన సలహాలతో అండగా ఉంటామని తెలిపారు.

## పంచదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసాల వెంకటేష్ సాగర్ కుమారుడు జయంత్ సాగర్ పంచదినకర్మ( దినాలు)కు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## చండూర్‌లో ఆటల పోటీల్లో మెరిసిన మర్రిగూడ విద్యార్థులు



**మర్రిగూడ, ప్రభాతసూర్య సెప్టెంబర్ 20:** మునుగోడు నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలలో మర్రిగూడ మండలానికి చెందిన విద్యార్థి, విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. వివిధ విభాగాల్లో పలు బహుమతులు సాధించి మండలానికి గౌరవం తెచ్చారు. బాలికల విభాగంలో: అండర్ 14 ఖో ఖో ప్రథమ బహుమతి అండర్ 14 వాలీబాల్ ప్రథమబహుమతి అండర్ 17 ఖో ఖో ప్రథమ బహుమతి అండర్ 17 వాలీబాల్ ద్వితీయబహుమతి బాలుర విభాగంలో అండర్ 14 కబడ్డీ ద్వితీయ బహుమతి అండర్ 14 ఖో ఖో ద్వితీయ బహుమతి ఈ విజయాలతో మర్రిగూడ మండలంలోని క్రీడా ప్రతిభ వెలుగులోకి రావడమే కాకుండా, భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో రాణించే అవకాశాలున్నాయని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

## బతుకమ్మలో 'అ' అక్షరం ఉపాధ్యాయుని వినూత్న అలంకరణ



**మర్రిగూడ ప్రభాతసూర్య 20** మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు ఈ లెంకలపల్లి వెంకటేశ్వర్లు బతుకమ్మ పండుగను వినూత్నంగా అలంకరించారు. బతుకమ్మను పూలతో పేర్చి, తలపై 'అ' అక్షరాన్ని పూలతో రూపొందించి ఎత్తి పట్టి అందరి మన్ననలు పొందారు. వీణా పాణిని స్మరిస్తూ "నీవేనమ్మా మా దిక్కు, చదువుల కోసమే మా మొక్కు" అంటూ విద్యార్థులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పారు. 2వ తరగతి తెలుగు వాచకంలో సగానికి పైగా బతుకమ్మ పాటలు ఉండటంతో ప్రాజెక్టు ఆధారంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాడిగ అంజయ్య, ఉపాధ్యాయురాలు రత్నా కుమారి, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు




**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సరస్వతి విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సరస్వతి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చందన పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చందన పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అవ్వారు రామేశ్వరి విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అవ్వారు రామేశ్వరి, ఉపాధ్యాయినీలు కే స్వప్న, పద్మ,అర్చన, జగదీశ్వరి,కవిత, దీప, లావణ్య,ఉష,తేజ, సంధ్యారాణి,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా టీ న్యూస్ రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన సహ పాత్రికేయులు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 20 (ప్రభాత సూర్య) :** టీ న్యూస్ ఛానల్లో సిటీ ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న రిపోర్టర్ ఎడ్ల రంజిత్ కుమార్ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి ఆంధ్రప్రభ కార్యాలయం వద్ద అట్టహాసంగా జరిగింది. రంజిత్ కుమార్ జన్మదినం సందర్భంగా సహపాత్రికేయులు కూకట్ పల్లి ఆంధ్రప్రభ జోన్ ఇన్చార్జి దాసరి రాహుల్ ప్రదీప్, తెల్ల హరికృష్ణ సహపాత్రికేయులతో కలిసి రంజిత్ కుమార్ ను శాలువాతో సత్కరించి, పూల బొకే అందించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సహపాత్రికేయులు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వెలికి తీసి ప్రజల మనసులను ఆకట్టుకునే విధంగా చిత్రీకరిస్తాడని అన్నారు. టీ న్యూస్ ఛానల్లో అంచలంచలుగా ఎదుగుతూ





ఉన్నత పదవులను అధిరోహించాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బుల్లెట్ రవి, నడిపోల్ల రవీందర్, పంతం వెంకటేష్ పటేల్, మణి శంకర్ నాయుడు, ఇప్ప రాకేష్ పటేల్, కుల్ల రాజు పటేల్, శ్యాం సుందర్ పటేల్, రెహమాన్, భాను, బలరాం శ్రీను, కాసాని రంజిత్, నజీర్, సైదులు, అనిల్, కోటేశ్వర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సాందీప్ స్కూలులో బతుకమ్మ సంబరాలు



**నల్గొండ సెప్టెంబర్ 20 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో దేవరకొండ రోడ్డులో వేల సందీప్ ఉన్నత పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి పకృతి పూలతో విద్యార్థిని వారి తల్లిదండ్రులు బతుకమ్మను పేర్చి పాఠశాల ఉపాధ్యాయులను మరి స్థానిక మహిళలతో కలిసి పాఠశాలలో ఎంతో అద్భుతంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల వ్యవహర్త గాను తుల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పేలా ప్రతి ఒక్క పండుగను విద్యార్థులకు తెలిసేలా చేస్తూ పాఠశాలలు అన్ని రకాల సంస్కృత కార్యక్రమంలో నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు విద్యార్థులకు ప్రత్యేకంగా వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు

## గూడూరి విజయమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గూడూరి అంజిరెడ్డి (రిటైర్డ్ టీచర్) సతీమణి విజయమ్మ ఇటీవల మరణించగా... శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్. కొద్దిరోజుల క్రితం విజయమ్మ ఆరోగ్యం బాలేదన్న విషయాన్ని తెలుసుకొని పరామర్శించేందుకు వచ్చిన సందర్భంలో ఎంతో ఆప్యాయతతో చర్చించిన అన్ని విషయాలను, జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి, కొండ గిరి, రవి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం లో ప్రారంభమైన బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలు...



మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ శనివారం నుండి నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా ఉత్సవాలను మరియు సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం మరియు ఒడిసి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది . శ్రీమతి సస్మితా మిశ్రా శిష్య బృందం ఒడిసి నృత్య ప్రదర్శనలో శుక్లమ్ బారాదరం, నాగేంద్ర హారయా, శంకరాభరణం పల్లవి, శ్రీ హరి స్తోత్రం, బట్టు, బసంత్ పల్లవి, మాతంగి, మోక్ష మొదలైన అంశాలను దివ్యశ్రీ , ఆర్వీ, ధన్వి, వన్య, అన్విక, శుభశ్రీ, అంకిత, ఐశ్వర్య, ప్రియా, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీమతి తనుశ్రీ బైనిక్ శిష్య బృదం భరతనాట్య ప్రదర్శనలో ఓం హరీం, నటేశ కౌతం, అయిగిరినందిని, ఓం జయంతంగ్ దేవి చాముండే , వినాయక కౌతం, పుష్పాంజలి, భైరవి శతకం, అగ్నికన్య, అంశాలను సానియా, సేజల్, వామిక, ద్యుతి, నవ్య, డివిలీన్, ఓజస్విత, నిరవి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నర్సాపూర్ విష్ణు ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన
పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20:** మెదక్ జిల్లా నర్సాపూర్ విష్ణు ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు రకరకాల పూలతో ఉపాధ్యాయుల సహకారంతో బతుకమ్మలను తయారుచేసి అనంతరం గౌరీ మాత పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. తయారుచేసిన బతుకమ్మలతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నృత్యాలు చేశారు. విద్యార్థులు అందరూ సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఆనందోత్సవాలతో కార్యక్రమంలో పాల్గొన్న జరిగిందని తెలిపారు. విద్యార్థులు తయారుచేసిన బతుకమ్మలను పాఠశాల ప్రాంగణంలో ఉన్న కొలనులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల



విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి దిగ్విజయం చేసినందుకు వీరందరికీ పాఠశాల యజమాన్యం ధన్యవాదాలు తెలిపారు.

## అమ్మ కోసం ఒక మొక్క నాటుదాం

-జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు
-బిజెపి మండల అధ్యక్షుడు కైరం కొండ అశోక్

**చౌటుప్పల్.సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :**భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షం -2025 లో భాగంగా చౌటుప్పల్ మండలం, దేవాలమ్మ నాగారం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ లో మహిళా మోర్చ బీజేపీ వారి సమక్షంలో శనివారం ఉదయం విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. అనంతరం స్వచ్ భారత్ కార్యక్రమంలో భాగంగా "అమ్మ కోసం ఒక్క మొక్క" కార్యక్రమాన్ని నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కైరెంకొండ అశోక్ మాట్లాడుతూ... విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప ఉన్నత స్థాయికి చేరుకొని దేశ సేవలో పాల్పంచుకోవాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ జరుపుకునే వేడుకలలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఈ గురువారావు, మండల అధ్యక్షుడు



కైరంకొండ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డి, దూడల బిక్షం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, పాలకుర్ల జంగయ్య గౌడ్ బత్తుల జంగయ్య గౌడ్, చినుకని మల్లేశం యాదవ్, కట్ట కృష్ణ,పోట్టబతిని బాలరత్నం, పులిగిల్ల శ్రీనివాస్ చారి, పబ్బతి శేఖర్ గౌడ్,నూనె మాధవి, సహదేవ్,బత్తుల కృష్ణ, దిండు భాస్కర్ గౌడ్, అల్మాస్పేట గౌతమ్, బుసిరెడ్డి మహేందర్ రెడ్డి, రెవెల్లి సత్యనారాయణ, వర్కాల రఘు రామ్, నామాని నరేష్, సిలివేరు రమేశ్,పందుల శరత్ కుమార్, చౌట రవీందర్, గట్టు పవన్, బాతరాజు సాయి, జూపల్లి శివ, రాజేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ

కరస్పాండెంట్ మదనబోయిన పరమేష్

**మునుగోడు సెప్టెంబర్ 20: (ప్రభాత సూర్య )** విద్య ధరణి మోడల్ స్కూల్ బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ మదనబోయిన పరమేష్ యాదవ్ అనంతరం వారు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే ప్రకృతిని పూజించుకునే ఒక గొప్ప పండుగని వివరిస్తూ,అందరికీ బతుకమ్మ మరియు దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండగను అందరూ ప్రశాంతంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు, అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ ఆటలాడి అందరినీ అలరించారు,ఈ కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంజేపీటీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ మండల కేంద్రం, తూప్రాన్ పేట గ్రామ పరిధిలో గల నేతాజీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఎంజేపీటీ బాలుర పాఠశాల, కళాశాల లో మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆహ్లాదకరమైన వాతావరణం లో బతుకమ్మను అమర్చి విద్యార్థులతో, తోటి పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రిన్సిపల్ సుధాకర్ విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో





ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చోటా, వెలంగణి గ్లోబల్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని చోటా స్కూల్, వేలంగణి గ్లోబల్ పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ క్రాంతి కుమార్ విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు శ్రావణి, మౌనిక, శ్రీలత, స్వరూప, సహస్ర, నీరజ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నల్గొండ సెప్టెంబర్ 20 ప్రభాత సూర్య** నల్లగొండ పట్టణంలోని హైదరాబాదులో రోడ్లో ఉన్నటువంటి నారాయణ పాఠశాల నల్లగొండలో ఉన్నటువంటి నాగార్జున డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు . ప్రకృతి పూలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బతుకమ్మను పేర్చి పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానిక మహిళలతో కలిసి పాఠశాలలో ఎంతో అద్భుతంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ నల్లగొండ ఏజీఎం మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేలా ప్రతి ఒక్క పండుగను విద్యార్థులకు తెలిసేలా చేస్తూ పాఠశాలలో అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మన సంస్కృతిని మరువద్దని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ సైదులు, దివ్య ఏవో తరుణ్ రెడ్డి అకాడమిక్ డీన్ విజయ్ కుమార్ రెడ్డి, ఫరీదా ఫర్విన్, వైస్ ప్రిన్సిపల్స్ అఫ్రీన్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డి పల్లి లో ఘనంగా పోషణ మాస ఉత్సవాలు

**మర్రిగూడ సెప్టెంబర్ 20 (ప్రభాత సూర్య)** మర్రిగూడ మండల పరిధిలోని రాంరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు నిర్వహించారు అంగన్వా డి సూపర్వైజర్ యశోద మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం తల్లిపాలు అమృతంతో సమానం పాలిచ్చే తల్లులకు కౌన్సిలింగ్ ఇచ్చారు పిల్లలు ఉబకాయం తగ్గించే ఆహారం పై అవగాహన కల్పించారు స్థానిక వంటకాల ప్రాముఖ్యత పిల్లలు ఆరోగ్యానికి మొదటి 1000 రోజుల ప్రాధాన్యత తల్లులకు వివరించారు కార్యక్రమంలో హెల్త్ స్టాఫ్ టీచర్లు శారదారుల భారతమ్మ పాల్గొన్నారు



## ఆడపడుచులకు పెద్ద పండుగ బతుకమ్మ...

రాగం నాగేందర్ యాదవ్ ..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :9** రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సాంప్రదాయం మనదని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు.పాఠశాలలకు ఆదివారం నుండి సెలవు రోజులు అవ్వడం వలన శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన బతుకమ్మ పండుగ వేడుకలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థినులు తెచ్చిన తంగేడు, గునుగు, తామర, చామంతి, బంతి పూలతో తెలంగాణ సంస్కృతిని ఉట్టిపడేలా పేర్చిన బతుకమ్మను చూసి కార్పొరేటర్ అభినందించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినిలతో కలిసి బతుకమ్మ డీజే స్టెప్పులకు చప్పట్లు కొడుతూ విద్యార్థినిలతో ఆడి పాడి వారిలో జోష్ నింపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి మనిషి జీవితానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం పెనవేసుకొని ఉంటుందని ప్రకృతి మనిషికి జీవంతో పాటు అహ్లాదాన్ని, ఆనందాన్నిస్తుందని అలాంటి ప్రాస్తశ్యం బతుకమ్మ పండుగకు ఉందని తెలిపారు. 9 రోజులు 9 రూపాల్లో బతుకమ్మను తయారుచేసి పాటలు పాడుతూ భక్తిశ్రద్ధలతో 'బతుకమ్మ' పండుగను తెలంగాణ వ్యాప్తంగా పిల్లాపెద్ద ప్రతిఒక్కరూ ఘనంగా జరుపుకుంటారని 9 రోజులపాటు పూలనే దేవతలుగా ఆరాధించే గొప్ప సంప్రదాయం మనదని వివరించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్రరెడ్డి, పి.ఆర్.టీ.యు టి.ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్యామల మహేందర్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు బల్వంత్ రెడ్డి, పిఈటీ కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు వీరేశం, ఆంజనేయులు, కర్ణ, లక్ష్మి, ఉదయకుమారి, దుర్గా భవాని మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**అఖిల భారత పద్మశాలి సంఘం పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివ శంకర్**





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య):** గట్టుప్పల్, పుట్టపాక గ్రామాలకు చెందిన చేనేత కార్మికులు వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, అప్పం యాదమ్మ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏబీపీఎస్ నాయకులు కోరారు. అనంతరం వారు ఆర్థికంగా సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని నేతన్న యాత్ర చైర్మన్ అఖిల భారత పద్మశాలి సంఘం పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివ శంకర్, ఏబీపీఎస్ పొలిటికల్ వింగ్ జనరల్ సెక్రటరీ డా. సమత, ఏబీపీఎస్ మహిళా విభాగ్ అధ్యక్షులు దుషాంతల, ప్రధాన కార్యదర్శి సునీత, హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో చేనేత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చెయ్యాలని వారు డిమాండ్ చేశారు. గట్టుప్పల్, పుట్టపాక గ్రామాలకు చెందిన చేనేత అంశం అని వారు తెలిపారు. ఆప్టస్ బ్యాంక్ వేధింపులతో ఆత్మహత్య చేసుకున్న అప్పడం యాదమ్మతో పాటు ముగ్గురికి రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని స్పష్టం చేశారు. అప్పుల భాదతో బాధపడుతున్నవారు, ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కుంటున్న వారిని ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు...



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** భారత్ మాతాకీ జై సేవ పక్షంలో భాగంగా శనివారం నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన 75 పురస్కరించుకొని మియాపూర్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మరియు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని మక్త మహబూబ్ పేట లో గవర్నమెంట్ స్కూల్లో గుండె గణేష్ ఆధ్వర్యంలో స్కూల్లో టాయిలెట్స్ పరిసరాలను శుభ్రపరచడం జరిగింది అదేవిధంగా ఓంకార్ నగర్ పారానంది నాగుల్ ఆధ్వర్యంలో అమ్మ పేరు మీద ఒక మొక్క నాటడం జరిగింద. ఈ కార్యక్రమంలో సేవాపక్ష కన్వీనర్ పట్టాభిరామ్ కోకన్వీనర్లు డి.చందు ఏ.మన్యం జిల్లా సెక్రెటరీ మాణిక్య రావు జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీ విజేందర్ సింగ్ డివిజన్ ఉపాధ్యక్షులు సురేష్ ముదిరాజ్ డివిజన్ ప్రధాన కార్యదర్శి లు జె శ్రీనివాస్ కే.ప్రసాద్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధవి మరియు జె.శ్రీధర్ జె.రాము దత్తు యాదవ్ సోను యాదవ్ హరి నరేష్ సీనియర్ నాయకులు ప్రభాకర్ ఓంకార్ నగర్ బస్తీవాసులు మొదలైన వారు పాల్గొన్నారు.

## మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్





**పెబ్బేరు సెప్టెంబర్ 20 ప్రభాత సూర్య** పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం మహిళ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ జయచంద్ర అధ్వర్యంలో గ్రాడ్యువేషన్ డే సెలబ్రేషన్ జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కులీ కుతుబ్ షా పాలిటెక్నిక్ మాజీ ప్రిన్సిపాల్ భాస్కర్ రావు హాజరయ్యారు. భాస్కర్ రావు మాట్లాడుతూ పాలిటెక్నిక్ పట్టా పొందిన పూర్వ విద్యార్థినులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, మరియు సాఫ్ట్వేర్ రంగాలలో స్థిరపడడం జరిగిందని విద్యార్థులకు తెలిపారు మీరు కూడా భవిష్యత్తులో ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొంది ఈ కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే డిప్లమా పూర్తిచేసిన విద్యార్థినులకు పట్టాలను అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జయచంద్ర అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు

## మాజీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చార్ల మాణయ్య ఐదో వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన

**మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి.**



**ప్రభాత సూర్య సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20 :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో ఉపాధ్యాయుడు మాజీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు చార్ల మాణయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి ఆయనను గుర్తు చేసుకున్న మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి అదేవిధంగా ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎంతో గొప్పవని నర్సాపూర్ నియోజకవర్గంలో గొప్ప నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కూలిపోయిందని ఆమె అన్నారు . కాంగ్రెస్ ఉన్న సమయంలో తన భుజాన మోసిన వ్యక్తి అని ఆమె కొనియాడారు. పార్టీలో కార్యకర్త స్థాయి నుండి నాయకుల స్థాయి వరకు అందర్నీ కలగలుపుకు పోయి కార్యక్రమాలు నిర్వహించే వారిని తెలిపారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎనలేనిమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్ , శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, లింగాపూర్ గ్రామ సర్పంచ్ లక్ష్మీ, శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు చర్ల సందీప్, చర్ల మణిదీప్, సోహెల్ ,రవి యాదవ్, సాయి శరన్ గౌడ్, చిరంజీవి బెస్త,చర్ల ఆంజనేయులు, లొంక చందు, శ్రీశైలం తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి






**-కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం...**

**-7 వ వార్డు మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి**

**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో నేడు ఆదివారం సద్వినియోగం చేసుకోవాలని 7వ వార్డు మాజీ కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాసరెడ్డి పత్రికకి ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు. చౌటుప్పల్ పట్టణం, లక్కారం, తంగడపల్లి, లింగారెడ్డిగూడెం, తాళ్ళ సింగారం, లింగోజిగూడెం లో నివసించే ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం ను కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరంను చౌటుప్పల్ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో నేడు ఉదయం 9 గంటల నుండి కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. 50 సంవత్సరాల వయసు పైబడిన వారు ఇట్టి అవకాశం సద్వినియోగపర్చుకోవాలని వారు కోరారు. కంటి శుక్లాల ఆపరేషన్ అవసరం ఉన్న వారిని వెంటనే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి తీసుకొస్తారని సూచించారు.

## గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు,విద్యార్థినులు రంగు రంగు పూలు సేకరించి బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులతో ఉయ్యాల ఉయ్యాల పాటలతో పండుగ శోభ ఉట్టిపడేలా ఆడి పాడారు. విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగాగ్రీన్ గ్రో విద్యాసంస్థల చైర్మన్ బండి వీణ-అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. చెడు మీద మంచి గెలుపు అసత్యం మీద సత్యం విజయం అజ్ఞానం మీద జ్ఞానం సాధన కలిపితే దసరా ఇచ్చే గొప్ప పాఠాలు అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ జీవితంలో ఈ పాటలను ఆచరించాలని విద్యతో పాటు విలువలు నేర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వర్షాలతో నేల వాలిన వరి పంట



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** గత రెండు మూడు రోజుల నుంచి అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న చెదురు మదురు భారీ వర్షాలతో చౌటుప్పల్ మండలంలోని దేవలమ్మ నాగారం, మల్కాపురం గ్రామంలో అధిక వర్షాల కారణంగా వాగుల కట్ట తెగి పంట నష్టం సంభవించింది. శుక్రవారం పంట నష్టం జరిగిన రైతుల పొలాలను మండల వ్యవసాయ అధికారి ఎం నాగరాజు, ఏఈవోలు, రైతులు సందర్శించి ప్రాథమికంగా 63 ఎకరాల వరి చేను, చిన్న కొండూరు గ్రామంలో ఐదెకరాల పత్తి చేను నష్టం సంభవించినట్లుగా నిర్ధారణ చేశారు. జరిగిన పంట నష్టం పై రిపోర్టును పై అధికారులకు అందజేయడం జరిగిందని వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు తెలిపారు .అలాగే రైతు వారీగా జాబితా తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు.

## దివ్యంగులకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**రామడుగు, సెప్టెంబర్ 20( ప్రభాత సూర్య ):** రామడుగు మండలంలోని



గోపాలరావుపెట్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆవరణలో 6000/- రుల పింఛన్లు మంజూరు చేయాలని, వికలాంగులకు నూతన పింఛన్లు అమలు చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే,బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బోడిగే శోభ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వికలాంగులకు 6000 రులు పింఛన్లు ఇస్తాం అని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకు రావస్తున్న అమలు చేయకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తంచేశారు.వికలాంగులు రోడ్ల మీద ధర్నాలు చేసే పరిస్థితి తీసుకచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,వారిని ఇబ్బందులకు గురి చేస్తే వాళ్ళ ఉసురు తగులుతుందని ఆమె హెచ్చరించారు.వికలాంగుల పోరాటానికి అన్ని వేళలా బీజేపీ పార్టీ అండగ ఉంటుందని,ఆమె హామీ ఇచ్చారు వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు 2000 రులు పెంచాలని,అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.లేని పక్షంలో అర్హులైన వారితో కలిసి బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్,మాజీ మండల శాఖ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్, పురేళ్ల శ్రీకాంత్ గౌడ్,దళిత మోర్చా మండల అధ్యక్షులు సంటి జితేందర్, యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు బండారి శ్రీనివాస్,మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్, బూత్ కమిటీ అధ్యక్షుడు పల్లపు చిరంజీవి, నాయకులు పీచు రామకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో భారాస విజయం ఖాయం....

**శేరిలింగంపల్లిలో ను ఉప ఎన్నిక తథ్యం...**

**జూబ్లీహిల్స్ గెలుపుతో శేరిలింగంపల్లిలోనూ గెలుస్తాం...**

**భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్......**




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ వెల్లడించారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారాస బంపర్ మెజార్టీతో విజయం సాధించబోతున్నట్లుగా ధీమా వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ ఉందని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో భారాస నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రవీందర్ యాదవ్.. కాంగ్రెస్ పార్టీకి హైదరాబాద్ నుంచి ప్రజలు ఓటమి రుచి చూపిస్తారని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి చేస్తున్న అన్యాయాలు, అక్రమాలు అన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. సామాన్యులు కాంగ్రెస్ సర్కార్ లో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ఆ ప్రభావం ఈ ఉప ఎన్నికల్లో కనిపించబోతుందన్నారు. అంతే కాదు కేసీఆర్ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ చేసిన మార్పు మాయ నుంచి ప్రజలు బయటపడ్డారని స్పష్టం చేశారు. వాస్తవాలను ప్రజలు గమనించారని, మోసాలతో ప్రజలను మభ్యపెట్టలేరని రవీందర్ యాదవ్ తెలిపారు. కేసీఆర్, కేటీఆర్ చేసిన అభివృద్ధే మా పార్టీని గెలిపిస్తుంది -రవీందర్ యాదవ్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనంతరం శేరిలింగంపల్లిలోనూ ఉప ఎన్నిక రానున్నట్లుగా రవీందర్ యాదవ్ వెల్లడించారు. జూబ్లీహిల్స్ విజయంతో భారాస శేరిలింగంపల్లిలోనూ అదే ఊపును కొనసాగిస్తుందన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ప్రజలు తిరస్కరిస్తున్నారని, వారిని చిత్తు చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం ఉన్నారన్నారు. శేరిలింగంపల్లిలో భారాస చాలా బలంగా ఉందన్నారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజలు మరిచిపోలేదన్నారు. శేరిలింగంపల్లిలో అభివృద్ధికి నాటి భారాస సర్కార్, అప్పటి సీఎం కేసీఆర్ అత్యధిక నిధులను కేటాయించారని గుర్తు చేశారు. కేటీఆర్ అహర్నిషలు కష్టపడి నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని రవీందర్ యాదవ్ కొనియాడారు. రానున్న శేరిలింగంపల్లిలోనూ కేటీఆర్ ఆధ్వర్యంలో గెలవబోతున్నట్లుగా భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు





**పెబ్బేరు సెప్టెంబర్ 20 ప్రభాత సూర్య** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పాఠశాలలకు దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించడంతో ముందస్తు శనివారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో కృష్ణవేణి హై స్కూల్ బతుకమ్మ పండుగను పాఠశాల ప్రధానోపాధ్యాయులు. రాజేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సాంప్రదాయమైన పెద్ద పండుగ బతుకమ్మ పండుగని పండుగ విశిష్టత గురించి బతుకమ్మ ఒక్కొక్కరోజు ప్రత్యేకత పూజలు నిర్వహించి పండుగ వాతావరణంలా చేసుకుంటారని విద్యార్థులకు ఆయన తెలిపారు .ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి తరగతి నుంచి ఒక్కొక్క బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ సాంగ్ లకి పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ చౌరస్తా నృత్యాలను చేసి అందరిని అలరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి హరీష్ అనిల్ రామకృష్ణ గౌడ్ ఫరూక్ మాసం మానస ప్రవళిక శశికళ నిర్మల నాహిత్ మహాలక్ష్మి స్వాతి జ్యోతి అనూష తదితర ఉపాధ్యాయులు . విద్యార్థులు పాల్గొన్నారు

# ఆత్మహత్య చేసుకున్న బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

: ఏబిపీఎస్ నాయకులు

చేనేత కార్మికుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించాలి”

ఆప్టస్ బ్యాంక్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న అప్పం యాదమ్మ

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

ఒక్కొక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలి.

కూలిపోతున్న చేనేత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి.

గట్టుప్పల్ చేనేత కార్మికురాలి ఆకలి చావు ఆవేదనలో చేనేత కార్మిక సంఘాలు


ఎన్నాళ్ళు ఈ చేనేత కార్మికుల ఆకలి చావులు

మా బ్రతుకులు మారవ మమ్ముల పట్టిన దరిద్రం విడదా?

నాయకుల హామీలు ఎటుపోయాయి?

ఎందుకు చేనేత కార్మికులు ఆకలి చావులతో చనిపోతున్నారు?

తినడానికి అన్నం లేదు నేసిన బట్ట కొనేవాళ్లు లేరు అప్పుల భారమే తోడై చివరికి ఉరితాడు!”





**గట్టుప్పల్,ప్రభాతసూర్య సెప్టెంబర్ 20 :** నల్గొండ జిల్లా: గట్టుప్పల్ గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు అప్పం యాదమ్మ ఆర్థిక ఇబ్బందులు, అప్పుల భారంతో మానసికంగా కుంగిపోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని రేకెత్తించింది. పని లేక, నేసిన వస్త్రాలు కొనుగోలు కాని స్థితి, తినడానికి తిండి, కట్టడానికి బట్టలేని పరిస్థితుల్లో యాదమ్మ జీవితం దరిద్రంతో కొట్టుమిట్టాడుతూనే చివరికి ఉరివేసుకొని ప్రాణాలు విడిచారు. ఎన్నికల ముందు చేనేత కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని గ్రామస్థులు వాపోతున్నారు. “ప్రతి చేనేత కార్మిక కుటుంబానికి సంవత్సరానికి ?12,000, రెండో వ్యక్తికి ?6,000 సాయం ఇస్తాం” అని ఇచ్చిన భరోసా కేవలం మాటల్లోనే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “మీరు తెల్లబట్టలు వేసుకొని రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు. కానీ ఆ తెల్లబట్టలు నేసిన మమ్మల్ని మాత్రం మరచిపోతారా?” అని స్థానికులు పాలకులను నిలదీస్తున్నారు. వ్యవసాయం తరువాత అతి పెద్ద ఉపాధి రంగం చేనేతే అని చెప్పుకుంటూనే దానికి సంఘాలు ఆరోపిస్తున్నాయి. “ఇలాంటి ఆకలి చావులు ఇక జరగకూడదు. అప్పం యాదమ్మ కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలి. చేనేత కార్మికుల కోసం ప్రత్యేక భరోసా పథకాలు వెంటనే అమలు చేయాలి. పాలకులు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలి” అని డిమాండ్ చేశారు. అదే మండలానికి చెందిన వర్కాల వేణుగోపాల్, పానుగంటి క్రాంతి, ప్రభుత్వం ఆదుకోవాలని అఖిల భారత పద్మశాలి సంఘం ( ఏబిపిఎస్ ) నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా నేతన్న యాత్ర చైర్మన్ ఏబిపీఎస్ పొలిటికల్ వింగ్ చైర్మన్ బొల్ల శివ శంకర్, పొలిటికల్ వింగ్ జనరల్ సెక్రటరీ డా. సమత, మహిళా విభాగం అధ్యక్షులు దుషాంతల, ప్రధాన కార్యదర్శి సునీత, హ్యాండ్లూమ్ విభాగానికి చెందిన తిరుమల మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. గట్టుప్పల్, మండలానికి చెందిన చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగించే అంశం. ఆప్టస్ బ్యాంక్ వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకున్న అప్పం యాదమ్మతో పాటు ముగ్గురికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించాలి. అప్పుల బాధతో, ఆర్థిక ఇబ్బందులతో కూలిపోతున్న చేనేత కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలి. “ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత కార్మికుల సమస్యల పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించాలి” అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ







పూలను పూజించే సంప్రదాయ పండుగ

తెలంగాణ రాష్ట్రానికే ప్రత్యేకం....

ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు..

కోమటిరెడ్డి లక్ష్మి రాజ గోపాల్ రెడ్డి

**చౌటుప్పల్.సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :**తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని కోమటిరెడ్డి లక్ష్మి రాజగోపాల్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోబతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా ట్రినిటీ పాఠశాల యాజమాన్యం గాంధీ పార్కులో నిర్వహించిన బతుకమ్మ ఉత్సవాల్లో శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి లక్ష్మీ రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా ప్రారంభించారు. పాఠశాల చిన్నారులు, మహిళ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి కోమటిరెడ్డి లక్ష్మి రాజ గోపాల్ రెడ్డి ఉత్సాహంగా ఆడి పాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ పండుగలలో చాలా ప్రత్యేకమైన పండుగని అన్నారు. దేశ విదేశాల్లో తెలంగాణ వారు బతుకమ్మ పండుగను సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ తెలంగాణ బతుకమ్మ పండుగ ప్రశస్తిని నలుదిశల చాటి చెపుతున్నారని కొనియాడారు. ఈ కాలంలో పూచే గౌరమ్మ చేసి ఎంగిలిపువ్వు బతుకమ్మతో మొదలెట్టి తొమ్మిది రోజుల్లో సద్దుల బతుకమ్మ వరకు ఊరూరూ, వాడవాడల చిన్న, పెద్దలు కలిసి బతుకమ్మ వేడుకలను చాలా ఘనంగా జరుపుకోవడం తెలంగాణకే గర్వకారణం అన్నారు. చౌటుప్పల్ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సుర్వి నరసింహ గౌడ్, ట్రినిటీ పాఠశాలల చైర్మన్ కేవీబీ కృష్ణ రావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, మాజీ కౌన్సిలర్లు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులు



-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య

**చౌటుప్పల్.సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య:** సమాజానికి ఉపాధ్యాయులు మార్గదర్శకులని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రం తంగడపల్లి గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈనెల సెప్టెంబర్ 5 డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని శనివారం పాఠశాలలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గొని పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందని, తల్లిదండ్రుల తర్వాత గురువే పూజనీయుడని తెలిపారు. అసమానతలు లేని నవ సమాజ స్థాపనకు దిక్సూచిగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల అభివృద్ధి కోసం కృషి చేయాలని తన వంతు సహాయ సహకారాలను పాఠశాలకు ఎల్లప్పుడు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి భార్గవి, పాఠశాల పూర్వ ఉపాధ్యాయులు మోటే సత్తయ్య, పాఠశాల ఉపాధ్యాయులు డి వెంకటేశ్వరరావు,ఏ వెంకటేశం, డి లింగయ్య, డి యాదయ్య, కిరణ్, సరళ,రమాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మధ్యతరగతి కుటుంబ విద్యార్థికి ఎంబిబిఎస్ లో విజయం



**పెబ్బేరు సెప్టెంబర్ 20 ప్రభాత సూర్య** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎంబిబిఎస్ మొదటి రౌండు ఫలితాల్లో పెబ్బేరు పట్టణానికి చెందిన గౌతమ్ రాజ్ అనే అబ్బాయి గద్వాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించడం జరిగింది. అబ్బాయి తండ్రి చాను వర్ధన్ గ్రామీణ వైద్యునిగా పనిచేస్తూ గౌతమ్ రాజ్ ను ఉన్నత చదువులు చదివించడం జరిగింది. ఈ అబ్బాయి విద్యాభ్యాసం పెబ్బేరు, హైదరాబాదులలో కొనసాగింది. ఒక మధ్య తరగతి కుటుంబం నుంచి ఉన్నత చదువులు చదివి ఎంబిబిఎస్ లో సీటు సాధించడం చాలా గర్వకారణంగా ఉందని తల్లిదండ్రులు రమాదేవి, చానువర్ధన్ బంధుమిత్రులు సంతోషం వ్యక్తం చేశారు.

## మర్రిగూడలో విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో పెన్షన్ల పెంపు డిమాండ్




**మర్రిగూడ, ప్రభాతసూర్య సెప్టెంబర్ 20:** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నేడు గ్రామ పంచాయతీ కార్యాలయాల ముట్టడిలో భాగంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి (విహెచ్ పిఎస్) ఆధ్వర్యంలో మర్రిగూడ, యరగండ్లపల్లి, లెంకలపల్లి, ఖుదాబక్షపల్లి, శివన్నగూడ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్‌ను రూ.6000లకు, వృద్ధులు, వితంతువులు మరియు ఇతర పెన్షన్ దారుల పెన్షన్‌ను రూ.4000లకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే పెన్షన్లు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పిఎస్ మండల అధ్యక్షులు మేతరీ రాములు, ఉపాధ్యక్షులు మునుకుంట్ల గిరి, మహిళా మండల అధ్యక్షురాలు పోలే కావేరి, లెంకలపల్లి గ్రామశాఖ అధ్యక్షులు తిర్మది గిరి, యరగండ్లపల్లి అధ్యక్షులు సిలివేరు సత్తయ్య, శివన్నగూడ అధ్యక్షులు బొంత దశరథ, ఖుదాబక్షపల్లి అధ్యక్షులు పున్నం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## లింగోజిగూడెం జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**చౌటుప్పల్. సెప్టెంబర్ 20. ప్రభాత సూర్య :** దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం నుండి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు దసరా సెలవులు ప్రకటించడంతో పాఠశాల చివరి రోజు అయిన శనివారం చౌటుప్పల్ పురపాలక కేంద్రం లింగోజిగూడెం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చిన్నారులు బతుకమ్మను పేర్చి ఘనంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. చిన్నారులు ఆహ్లాదకరమైన వేషధారణలో బతుకమ్మను అమర్చి తోటి విద్యార్థులతో, పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి ఆడిపాడుతూ బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో పండగ వాతావరణం సంతరించుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ల శ్రీనివాస్ విద్యార్థులకు బతుకమ్మ పండుగ ప్రశస్తిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవరెడ్డి, అరుణ, పురుషోత్తమ చారి, విజయలక్ష్మి, రమేష్ రెడ్డి,బండి అనిల్ కుమార్ రెడ్డి, దేవేందర్,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు అయితగోని రామచంద్రం కన్నుమూత




**మర్రిగూడ ప్రభాతసూర్య సెప్టెంబర్ 20:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కుదాబక్షపల్లి గ్రామ శాఖ సీనియర్ నాయకుడు కామ్రేడ్ అయితగోని రామచంద్రం ఈరోజు మరణించారు. ఆయన మృతి గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పోలీసుల నిర్బంధాలు, జైలు జీవితం, గొడవలు ఎదురైనా ఎప్పుడూ వెనక్కి తగ్గని కరుడుగట్టిన కమ్యూనిస్టువాదిగా రామచంద్రం పేరు తెచ్చుకున్నారు. స్వర్గీయ ఎరజాల రాములు నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీలో చేరి, పార్టీ బలోపేతానికి తన వంతు సహకారం అందించారు. ఆయన కృషి ఫలితంగానే గ్రామంలో పార్టీ పటిష్టంగా నిలదొక్కుకుంది. గ్రామంలో పలుమార్లు ఎరజాల రాములు సర్పంచ్‌గా గెలవడంలో, సింగిల్ విండో డైరెక్టర్‌గా పనిచేయడంలో, అలాగే స్వర్గీయ అయితగోని రోశయ్య , కామ్రేడ్ శిరగోని బలరాం ఎంపీటీసీ సభ్యులుగా గెలవడంలో రామచంద్రం పాత్ర విశేషమైంది. ఆయన కుమారుడు అయితగోని జంగయ్య గారు కూడా తన తండ్రి బాటలో నడుస్తూ రెండు సార్లు సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేసి గ్రామంలో సేవలందించారు. కామ్రేడ్ రామచంద్రం మరణంపై సిపిఐ కుదాబక్షపల్లి గ్రామ శాఖ సంతాపాన్ని వ్యక్తం చేసింది. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# శివన్నగూడ జడ్‌పిహెచ్ఎస్‌లో దసరా బతుకమ్మ సంబరాలు







**మర్రిగూడ :ప్రభాతసూర్య 20** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శివన్నగూడ హైస్కూల్‌లో దసరా, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని పాఠశాల ఆవరణను పూలతో అలంకరించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలు పేర్చి పాటలు పాడుతూ ఆటపాటలతో ఆనందాన్ని పంచుకున్నారు. విద్యార్థులు దసరా పండుగ ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు. ఉపాధ్యాయులు బతుకమ్మ, దసరా పండుగల వెనుకున్న సాంప్రదాయ విలువలను విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రాంగణం పూలతో, పాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో కిక్కిరిసిపోయి పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "బతుకమ్మ పూల పండుగ తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుందనీ, దసరా పండుగ శుభంపై అశుభానికి విజయానికి ప్రతీక" అని పేర్కొన్నారు.

# బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక




**జగిత్యాల :** బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక అనిజగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్.లత అన్నారు.శనివారంజగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో విద్యార్థినులు, అధ్యాపక సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని, వేర్వేరు రకాల పువ్వులతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీక అని వివరించారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ బతుకమ్మ ప్రతి మహిళకు సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజాన్ని కలుపుకునే వేదిక అని, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడే ఉత్సవమని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేసి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను వలయాకారంలో చుట్టూ ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, లెఫ్టినెంట్ పి.రాజు, గోవర్ధన్ సాయి మధుకర్, కే శ్రీనివాస్ లైబ్రేరియన్ కే సురేందర్ దివ్యరాణి, డాక్టర్ మహేష్ స్వరూప, సుప్రియ, కవిత రజిత, వేణు, గట్టయ్య ,పవన్ కళ్యాణ్, ప్రమోద్, ఏవో అరవింద్, నీరజ గణేష్ , ప్రభు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు.

# స్వదేశీ ఉత్పత్తుల వినియోగం పెంచాలి




**హైదరాబాద్ :** విదేశాల నుంచి దిగుమతులు తగ్గించుకొని స్వదేశీ వస్తువుల వినియోగం పెంచగలిగినప్పుడే భారత దేశం స్వయం సమృద్ధిని సాధించగలుగుతుందని చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి అన్నారు. భారత్ గ్లోబల్ ఇండస్ట్రీస్ ఫోరం రీజినల్ వైస్ ప్రెసిడెంట్ బొల్లంపల్లి ఇంద్రసేన్రెడ్డి ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని పార్క్ హయత్లో ఏర్పాటు చేసిన సదస్సులో స్వదేశీ వస్తువుల వినియోగం పెంపు, జీఎస్టీ సరళీకరణ, ప్రభుత్వంపై పడుతున్న భారం తదితర అంశాలపై వివిధ పారిశ్రామిక, వ్యాపార వర్గాల ప్రతినిధులు చర్చించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ ఎంపీ కొండా విశ్వేశ్వర్రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని జీఎస్టీ కౌన్సిల్ ప్రవేశ పెట్టిన కొత్త జీఎస్టీ విధానంతో తాత్కాలికంగా కేంద్ర ప్రభుత్వానికి రావాల్సిన రాబడి సుమారు 7 లక్షల కోట్లు తగ్గనుందన్నారు. అయితే పారిశ్రామిక వర్గాలు దేశ ప్రజల మీద ప్రభుత్వానికి ఉన్న విశ్వాసం వల్ల రానున్న కాలంలో జీఎస్టీ వల్ల ఎక్కువ మొత్తంలో పన్నులు వచ్చే అవకాశం ఉందన్నారు. విదేశాల నుంచి అనేక కీలకమైన రంగాల్లో దిగుమతులు ఎక్కువగా చేసుకుంటుండటం వల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చు చేయాల్సి వస్తుందని ఈ సమస్యను అధిగమించేందుకు వ్యూహాత్మకంగా కేంద్ర ప్రభుత్వం చొరవతో ఇతర దేశాల సంస్థలతో వ్యాపార ఒప్పందాలు కుదుర్చుకోవాలని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయన్నారు. ఇటీవల అమెరికా విధిస్తున్న సుంకాల ప్రభావాన్ని తగ్గించుకునేందుకు స్వదేశీ ఉత్పత్తులను ఎక్కువగా వినియోగించాల్సిన అవసరం మరింత పెరిగిందన్నారు. ఈ అంశాలపై పరిశ్రమ పెద్దలు, వ్యాపారస్తులు స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు కలిసి నివేదిక రూపంలో కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అందజేయనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వాహకులు బొల్లంపల్లి ఇంద్రసేన్రెడ్డి మాట్లాడుతూ అగ్రికల్చర్, డిఫెన్స్, డిఫెన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, డ్రోన్, ఇన్సూరెన్స్, నిర్మాణ రంగం, పర్యాటక రంగం, మౌళిక సదుపాయాలు, ఉత్పత్తి రంగంతో సహా అనేక రంగాల్లో స్వదేశీ వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని పరిశ్రమ పెద్దలు ప్రత్యేక ప్రత్యేక చొరవ తీసుకొని ఇటీవల ఈ అంశంపై ఎక్కువగా దృష్టి సారిస్తున్నారన్నారు. ఈ సదస్సులో వచ్చిన సూచనలన్ని కేంద్ర ప్రభుత్వానికి విన్నవిస్తామన్నారు. తద్వారా రానున్న రోజుల్లో కొత్త సంస్కరణలు, ప్రోత్సాహకాలు రూపొందించే అవకాశం ఉంటుందన్నారు. ఈ సదస్సులో భారత్ గ్లోబల్ ఇండస్ట్రీస్ ఫోరం ఆలిండియా ఆర్గనైజింగ్ సెక్రటరి సిద్దార్థ శర్మ, స్వదేశి జాగరణ మంచ్ నేషనల్ కన్వనీర్ సుందరం, ఆలిండియా ఆర్గనైజింగ్ సెక్రటరీ కశ్మీర్ లాల్, ఆలిండియా కో?ఆర్గనైజింగ్ సెక్రటరీ సతీష్ కుమార్, నేషనల్ కో?కన్వీనర్ ప్రొఫెసర్ అశ్విని మహాజన్, నేషనల్ కో?కన్వీనర్ భగవంతు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక మాఫియాకు ఇదే సాక్ష్యం

**ఇందిరమ్మ ఇళ్లకు పేరుమీద ఇసుకకు పర్మిషన్ ఒక చోట పర్మిషన్ ఉంటే మరొక చోట ఇసుక తోడుట**

**పోలీసులు టాక్టర్లను స్వాధీనం చేసుకుంటే అధికారులు ఫైన్ ల తో సర్దుబాటు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు,ఇసుక మాఫియా**



ఇందిరమ్మ ఇండ్ల కోసం ఒక చోట పర్మిషన్ లు తీస్కుంటూ అదే పర్మిషన్ లతో వేరే చోట ఇసుక ను తోడేస్తున్నారు. అధికారులు సైతం అక్రమార్కులకు (ఇసుక మాఫియా ) కు తోడుగా నిలుస్తున్నారు. ఇందుకు సాక్ష్యం వికారాబాద్ జిల్లా యాలాల మండలం గోవింద రావు పేట్ లో అక్రమార్కులు ఇసుకను తోడేస్తుంటే గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అట్టి ఇసుక ట్రాక్టర్ లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.అయితే అదే ఇసుక ట్రాక్టర్ లను విడిపించేందుకు తాండూరు మండల తహసీలదార్ ఇచ్చిన ఇసుక పర్మిషన్ లను చూపించడం తో ఇసుక మాఫియా వ్యవహారం బయట పడటం జరిగింది. వివరాల్లోకెళ్తే ఈ నెల 17 వ తేదీన తాండూరు మండాలానికి చెందిన లక్ష్మి బాయి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఆరు సీబీమ్ మీటర్ ల రెండు ట్రాక్టర్ ల ఇసుక తరలింపు కోసం పాత తాండూరు లోని కాగ్నా నది నుండి ఇసుకను తరలుంచుకునేందుకు పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అక్రమార్కులు పర్మిషన్ లెటర్ లను ఆసారాగా చేసుకొని వేరొక్క మండలం యాలాల మండల పరిధిలో ని గోవిందరావు పేట్ కాగ్నా నది నుండి ఇసుకను సుమారు 20 ట్రాక్టర్ ల మేర ఇసుకను తోడేశారు. గ్రామస్థులు ఇసుక తరలింపు ను అడ్డుకొని పోలీసుల కు అప్ప చెప్పారు. పోలీసులు తిరిగి దీనిపై సంబంధిత ఎమ్మార్వో సంజాయిషి పంపించారు. అధికారులు మాత్రం ఫైండ్లతో సరిపెట్టి ట్రాక్టర్లను వదిలేస్తున్నారు. ఇసుక మాఫియా తాండూర్ లో మితిమీరిపోతున్నాయి. అలాగే ఎర్రమట్టి,సుద్ద,నాపరాతి, ఇసుక అక్రమలకు పండుగగా మారింది

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మొక్కలు నాటండి

**తల్లిలాగా కాపాడండి**


**జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్**



**జగిత్యాల, సెప్టెంబర్ 20:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిథిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పోర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందన్నారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి, ఉపాధ్యాయులు రమేష్, తోపాటు పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**



**జగిత్యాల :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలోఒక పూటచిరు ధాన్యాలుతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభా కార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవితరాణి వివరించారు.ఏఎన్ఏం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమే వివరించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ దే.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**జగిత్యాల :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల కూరగాయల మార్కెట్లో తై బజార్ వేలంను రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల, మాంసం మార్కెట్ ను శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కూరగాయల వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని గమనించి తన హయాంలో విజిటేబుల్ మార్కెట్ తై బజారు వేలంను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా అయన కూరగాయల విక్రేతలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి మార్కెట్ లో కూరగాయలు విక్రేతలకు ఫ్యాన్స్, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**క్రీడలతోనే శరీరక దృఢత్వంజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని వివేకానంద మిని స్టేడియంలోజిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా శనివారం నిర్వహించిన క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతిఒక్కరు క్రీడలపై దృష్టి పెట్టాలన్నారు.క్రీడల ద్వారా పని ఒత్తిడిని తగ్గించుకుని మానసికంగా దృడంగా ఉండాలన్నారు.ఆటల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషిచేయాలన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటిల్లో పాల్గొనాలని కోరారు.ఈరోజు క్రీడల పోటీలలో క్రికెట్ 8 జట్లు వాలీబాల్ బాలురు 9 జట్లు బాలికలు 3 జట్లు పాల్గొనగా బ్యాడ్మింటన్ లో 32 మంది పాల్గొన్నారు. దీంతోపాటు మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ క్రీడలు నిర్వహించడం జరిగిందని జిల్లా యువజన, మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్ , డిఆర్డిఓ రఘువరన్ , జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.